ఎమ్మెల్యే కసిరెడ్డికి సన్మానం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని సన్మానిస్తున్న బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎం.ఏ ఖలీల్

ఆమనగల్లు, మార్చి 13 (ప్రభ న్యూస్):- ఆమనగల్లు పట్టణంలోని రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొనడానికి వచ్చిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ని బుధవారం బ్లాక్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎం.ఏ ఖలీల్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మ, ఎంపీపీ అనితవిజయ్ ,మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యనాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణనాయక్, నాయకులు ఖాదర్‌ఖాద్రీ, షర్పొద్దీన్, జలాల్, ఎం.ఏ ఖాదర్, రహీమ్,కరీం, రఫీ, ఫరీద్, నాజర్, వస్పుల శ్రీకాంత్, కెవిన్‌ఆర్ యువసేన అధ్యక్షుడు మెకానిక్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని వర్గాలకు న్యాయం

- టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్

ఆమనగల్లు, మార్చి 13 (ప్రభ న్యూస్):- అన్ని వర్గాల సంక్షేమ, అభివృద్దే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తుందని టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వివిద సామాజిక వర్గాల అభివృద్ధిని ఉద్దేశించి 16 కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తు క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం ఆయా వర్గాలపై కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నో ఎళ్లుగా కార్పోరేషన్లు లేని సామాజిక వర్గాల కొరిక మేరకు కొత్తగా 16కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైందని పేర్కొన్నారు. కులవృత్తుల వారికి, వెనుకబడిన వర్గాలకు ఎంతో మేలుజరుగుతుందని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఎన్ని ఉద్యమాలు చేసిన కొత్త కార్పోరేషన్ల ఏర్పాటు విషయం పెడచెవిన పెట్టిం దన్నారు. కార్పోరేషన్ల్ ద్వారా అన్ని కులాల ప్రజలకు న్యాయం జరుగుతు ందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నియోజక

విలేఖరులతో మాట్లాడుతున్న శ్రీనివాస్ గౌడ్

వర్గానికి 3500 ఇళ్లు కేటాయించడం పట్ల పేదల సొంతింటి కల సాకారం అవుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళా సాధికారితలో భాగంగా మహిళలు ఆర్థికంగా రాణిం చడానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టిందన్నారు. గీతాకార్మికుల సంరక్షణ కు సురక్షిత మోకులు ఇచ్చి గీతాకార్మికులకు వెన్నుదన్నుగా ఉంటామనడం ఆయా సామాజిక వర్గాల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శమని శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఆరుగ్యారంటి లో భాగంగా అన్ని పథకాలను 100 రోజులలో అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

మూడో సారి మోదీయే ప్రధాని

- నాగర్‌కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్

ఆమనగల్లు, మార్చి 13 (ప్రభ న్యూస్):-ఎన్‌బీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారిని నాగర్ కర్నూల్‌బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ బుధ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా ఆచారి ని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపు నిచ్చారు. మళ్లి దేశంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని, మోది మూడో ప్రధాని అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిత్వాన్ని పోతుగంటి భరత్ ప్రసాద్ కేటాయించడం పట్ల ఆచారి హర్షిస్తూ భరత్‌కు కాషాయ కండువాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

ఎన్‌బీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారిని సన్మానిస్తున్న పోతుగంటి భరత్ ప్రసాద్

ఆమన్‌గల్

మాడుగుల - తలకొండపల్లి - శంషాబాద్ - కందుకూరు - కడతాలు

వైద్యులు సూచనలు చేస్తున్న జిల్లా అధికారిణి అరుణ కుమారి

ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన

జిల్లా వైద్య అధికారులు

ఆమనగల్లు, మార్చి 13 (ప్రభ న్యూస్): ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా టీబీ వ్యాధి నిరోధక అధికారిణి అరుణ కుమారి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో సమావేశమయ్యారు. టీబీ రోగులకు అందిస్తున్న సేవల ను అడిగి తెలుసుకున్నారు. టీబీ వ్యాధి గ్రస్తులకు సకాలంలో మందులు సరఫరా చేయాలని ఆమె సూచించారు. టీబీ పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలని ఆమె సూచించారు.టీబీ వ్యాధి నివారణ పై అవగాహన కల్పించాలని అరుణ కుమారి కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారి పరిక్షిత్ నరేంద్ర, తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ

మాడ్గుల, మార్చి 13 (ప్రభ న్యూస్): మాడ్గుల మాజీ సర్పంచ్ సూదిని సునిత కొండ ల్ రెడ్డి అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు బుధవారం ఆసుప త్రి కి చేరుకొని ఆమె ను పరామర్శించారు. ఆరోగ్యపరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిం చారు. పరామర్శించిన వారిలో నాయకులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, గోపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్ సునిత కొండల్ రెడ్డిని పరామర్శిస్తున్న నాయకులు

టీఎస్ఎస్‌వో రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా లక్ష్మణ్

లక్ష్మణ్‌కు నియామకం పత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్

మాడ్గుల , మార్చి 13 (ప్రభ న్యూస్):- తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన కలకొండ లక్ష్మణ్ నియమితులయ్యారు. ఈ మేరకు టీఎస్ఎస్‌వో రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ నియామక పత్రం అందజేశారు. టీఎస్ఎస్‌వో రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమితులైన లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాడుతానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తననునియమించిన రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా కొనసాగుతున్న వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

ధ్వజారోహణంలో అర్చకులు

కడ్తాల్, మార్చి 13(ప్రభ న్యూస్):- మండల పరిధిలోని చరికొండ గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండో రోజు బుధవారం ధ్వజారోహణం, భేరి పూజ కార్యక్రమాలు అర్చకులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు చక్ర వర్తి శ్రీనివాసాచార్య, భక్తులు , స్థానిక నాయకులు భీష్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే నర్తుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం చేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **28.03.2024న మ॥03.00గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు. వేలం 28.03.2024న మ॥03.00గం॥ల నుండి సా॥5.00గం॥ల వరకు ఆన్‌లైన్ https://egold.auctiontiger.net నిర్వహించబడును.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	వెల్లించవలసిన మొత్తం
జూబ్లీహిల్స్	101042518834	ఏర్పుల రమ్యశ్రీ భర్త చింతల కిషన్	తండ్రి గాలయ్య	ఇంటి నెం.3 260 5, చౌటుప్పల్, రాంనగర్ కాలనీ, చౌటుప్పల్, యాదాద్రి, భాస్కర్ థియేటర్ వెనుకవైపు, టి.ఎస్ 508252	10-11-2023	66,951.8
జూబ్లీహిల్స్	101042519293	ఏర్పుల రమ్యశ్రీ భర్త చింతల కిషన్	తండ్రి గాలయ్య	ఇంటి నెం.3 260 5, చౌటుప్పల్, రాంనగర్ కాలనీ, చౌటుప్పల్, యాదాద్రి, భాస్కర్ థియేటర్ వెనుకవైపు, టి.ఎస్ 508252	08-12-2023	1,385,372.2
జూబ్లీహిల్స్	101042516759	పాలకుర్తి పార్థసారధి	తండ్రి పి.వెంకటేశ్వరరావు	ఇంటి నెం.22 902 బిజెఆర్ నగర్, జవహర్‌నగర్ గ్రామం, శామీర్‌పేట మండలం, జవహర్‌నగర్, కెవి రంగారెడ్డి టిఎస్ 500087	03-07-2023	179,859.4
జూబ్లీహిల్స్	101042517270	పాలకుర్తి పార్థసారధి	తండ్రి పి.వెంకటేశ్వరరావు	ఇంటి నెం.22 902 బిజెఆర్ నగర్, జవహర్‌నగర్ గ్రామం, శామీర్‌పేట మండలం, జవహర్‌నగర్, కెవి రంగారెడ్డి టిఎస్ 500087	09-08-2023	87,527.4

వేలం తేది : 28.03.2024న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటిను లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్